

ప్రకృతి సోయగాల తోట.. ఆధ్యాత్మిక కోట





రాజంపేట సమాచారం

సబ్‌కలెక్టరేట్	రాజంపేట
కేంద్రం	అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గం
ప్రారంభం	1915
ఐఏఎస్‌లు	20మంది
ఆధ్యాత్మిక కేంద్రాలు	ఒంటిమిట్ట, నందలూరు
పర్యాటక కేంద్రం	సిద్దవటం కోట
ప్రధాన రైల్వేకేంద్రం	నందలూరు

భౌగోళిక స్వరూపం

దక్షిణాన రైల్వేకోడూరు, తూర్పున నెల్లూరు జిల్లా సరిహద్దులున్నాయి. పశ్చిమాన కడప, ఉత్తరాన బద్వేలు సరిహద్దు ప్రాంతాలుగా ఉన్నాయి. నియోజకవర్గంలో ప్రస్తుతం నందలూరు, ఒంటిమిట్ట, రాజంపేట, వీరబల్లి, సుండుపల్లె, సిద్దవటం మండలాలున్నాయి.

విశిష్టత

రాజంపేట శాంతికాముక ప్రాంతంగా మంచి గుర్తింపు ఉంది. వ్యవసాయం, పండ్లతోటలకు పెట్టింది పేరు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మంగంపేట బెరైటీస్, పెన్నా, బహుదా నదులు, సోమశిల వెనుక జలాలు, తిరుమల శ్రీవారి విశిష్టతను చాటిచెప్పిన అన్నమాచార్య స్వగ్రామం తాళ్లపాక, ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలానగరం ఒంటిమిట్ట, పరమ శివ భక్తుడు భక్తకన్నప్ప జన్మస్థలం ఊటుకూరు, చోళుల కాలంనాటి సౌమ్యనాథాలయం, ఎర్రచందనం నిల్వలు విస్తారంగా ఉండే శేషాచలం అడవులు, జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ ఆదర్శ రాజకీయాలకు నిర్వచనం చెప్పిన మహానేతలు రాజంపేటకు ప్రాతినిధ్యం వహించారు.

మట్లిరాజులు..చోళరాజుల పాలన

నియోజకవర్గంలోని సిద్దవటం, వీరబల్లి, నందలూరు మండలాలు మట్లిరాజులు, చోళరాజుల పాలనలో కొనసాగాయి. ఒకప్పుడు చోళులు నందలూరు మండలంలోని పొత్తపిని రాజధానిగా చేసుకొని పాలించారు. టంగుటూరులో అన్నమయ్య బందీఖానా కూడా ఉంది. సిద్దవటం కేంద్రంగా చేసుకొని నవాబుల పాలన జరిగింది. ఆడపూరు కనుమ వద్ద బౌద్ధారామాలు బయల్పడ్డాయి.

రాజకీయ సింహావలోకనం..

1952లో జరిగిన ఎన్నికల్లో పంజం నరసింహారెడ్డి (సీపీఐ) గెలుపొందారు. 1955లో పోతురాజు పార్థసారథి (కాంగ్రెస్) గెలుపొందారు. 1962లో కొండూరు మారారెడ్డి(స్వతంత్ర) పార్థసారధి(కాంగ్రెస్)పై 14,335 ఓట్లతో గెలుపొందారు. 1967లో బండారు రత్నసభాపతి (స్వతంత్ర) 35, 845 ఓట్లతో గెలుపొందారు. 1972లో కూడా ఈయన గెలుపొందారు. 1997 ఉపఎన్నికలో కొండూరు ప్రభావతమ్మ (కాంగ్రెస్) గెలుపొందారు. 1978లో ప్రభావతమ్మ (రెడ్డి కాంగ్రెస్) స్వతంత్ర అభ్యర్థి సభాపతిపై గెలుపొందారు. 1983లోప్రభావతమ్మ (కాంగ్రెస్) , సభాపతి(టీడీపీ)పై గెలుపొందారు. 1989లో ప్రభావతమ్మపై(టీడీపీ) కె.మదన్‌మోహన్‌రెడ్డి(కాంగ్రెస్) గెలుపొందారు. 1994, 1999లో పసుపులేటి బ్రహ్మయ్య (టీడీపీ) గెలుపొందారు. 2004 లో ప్రభావతమ్మ(కాంగ్రెస్) టీడీపీ అభ్యర్థి బ్రహ్మయ్య పై 24వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. 2009లో ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి 12వేల మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఉపఎన్నికల్లో ఆకేపాటి గెలుపొందారు. 2014లో టీడీపీ అభ్యర్థిగా మేడా మల్లికార్జునరెడ్డి గెలుపొందారు. 2019 లో మేడా మల్లికార్జునరెడ్డి (వైఎస్సార్‌సీపీ) ఎన్నికయ్యారు.

రాజంపేట చరిత్ర అమోఘం..

జిల్లా కలెక్టరేట్ తర్వాత సబ్‌కలెక్టరేట్ స్థానం రాజంపేటది. జిల్లా కేంద్రంతో సమానంగా ఐఏఎస్‌ల పాలన రాజంపేటలో కొనసాగింది. 1915లో 13 ఎకరాలకుపైగా విస్తీర్ణం కలిగిన స్థలంలో సబ్‌కలెక్టరేట్ ఏర్పాటు అయింది. రాజంపేట, రైల్వేకోడూరు ఉమ్మడి నియోజకవర్గానికి సబ్‌కలెక్టరేట్ ప్రజాస్వామ్యపరంగా ప్రత్యేక భూమిక పోషించింది. ఇప్పుడు ఈ సబ్‌కలెక్టరేట్ వందేళ్లు పూర్తి చేసుకుంది. తెల్లదొరల పాలన నుంచి రెవెన్యూ సేవలందించిన రాజంపేట సబ్‌కలెక్టరేట్ ఒక చరిత్రాత్మక కట్టడంగా మిగిలిపోయింది. మట్లిరాజుల కాలం నాటి సిద్దవటం కోట, తెల్లదొరల పాలన కాలం నాటి రాజంపేట సబ్‌కలెక్టరేట్ , నందలూరు స్టీమ్ ఇంజిన్ లోకోషెడ్ రాయలసీమకే తలమానికంగా నిలిచిన నిర్మాణాలు చరిత్రకు తార్కాణాలుగా నిలిచిపోయాయి.

బ్రిటీష్ కాలం నుంచి ఐఏఎస్‌ల రాజ్యం..

బ్రిటీష్ కాలం నుంచి డివిజన్‌కు చరిత్ర ఉంది. ఎందరో ఐఏఎస్‌లు ఇక్కడ సబ్‌కలెక్టర్లుగా పనిచేశారు. సీనియర్ ఐఏఎస్‌లు ఎంఎస్ రాజాజీ, సతీనాయర్, డి. ఆరోరా, సి.రామచంద్రమూర్తి టీఎస్ రంగాచారి, వల్లియప్పన్, ఎంఆర్ సాయ్, మిన్నిమాథ్యుస్, జానకి కృష్ణమూర్తి, ఏకే గోయల్, సతీసు జామన్, రణబీర్‌సుధన్, అజయ్‌జైన్ లాంటి వారు రాజంపేట సబ్‌కలెక్టర్లుగా పనిచేసి రెవెన్యూశాఖ పేరు ఇనుమడింప జేశారు. ఇటీవల ల్యాండ్ రెవెన్యూ కమిషనర్‌గా పనిచేసిన పునీత ఇక్కడ సబ్‌కలెక్టర్‌గా పనిచేశారు. మొన్నటి వరకు ప్రిన్సిపల్‌సెక్రటరీగా మిన్నీమాథ్యూస్ పనిచేశారు.

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (కోట్లలో)
అమ్మఒడి	35,659	141.90
వసతి దీవెన	18,308	21.55
విద్యా దీవెన	19,991	54.04
రైతు భరోసా	33,004	160.14
సున్నా వడ్డీ	8,606	23.18
క్రాప్ ఇన్సూరెన్స్	1,178	11.80
ఇన్‌పుట్ సబ్సిడీ	5,631	4.46
మత్స్యకార భరోసా	1	రూ. 40,000
వైఎస్సార్ సున్నావడ్డీ	51,581	25.70
వైఎస్సార్ పెన్షన్ కానుక	44,950	417.02
వైఎస్సార్ చేయూత	15,326	72.06
వైఎస్సార్ ఆసరా	38,446	108.40
వైఎస్సార్ బీమా	686	10.37
కాపునేస్తం	2,401	7.93
వైఎస్సార్ నేతన్ననేస్తం	2,324	18.85
జగనన్న చేదోడు	2,077	4.45
వైఎస్సార్ వాహనమిత్ర	2,190	5.61
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	7,760	5.40
కల్యాణమస్తు	76	0.58
హౌసింగ్	8,026	83.26
జగనన్న తోడు	7,181	0.34
నాన్ డీబీటీ పథకాల ద్వారా లబ్ధి		
జగనన్న తోడు (లోన్స్)	11,572	21.54
జగనన్న గోరుముద్ద	19,430	19.24
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	6,056	11.34
జగనన్న విద్యాకానుక	19,609	13.92
హౌస్ సైట్స్	12,350	155.42
ట్యాబ్స్	2,584	15.63
పీడీఎస్ రైస్	81,835	178.76

మండలాల నైసర్గిక స్వరూపం..

రాజంపేట	రాజంపేట మండలంలో 91,417 మందికిపైగా జనాభాతో 275 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది.
సిద్ధవటం	ఈ మండలం 195 చదరపు కిలోమీటర్ల పరిధిలో 35, 261కు పైగా జనాభాతో విస్తరించి ఉంది.
ఒంటిమిట్ట	266 చదరపు కిలోమీటర్ల పరిధిలో 29,790 మందికి పైగా జనాభాతో విస్తరించి ఉంది.
నందలూరు	ఈ మండలం 38,280 మందికి పైగా జనాభాతో 133.77 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది.
వీరబల్లి	ఈ మండలం 32,433 మందికి పైగా జనాభాతో 185 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది.
టి.సుండుపల్లె	ఈ మండలం 274 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 53,013 మందికి పైగా జనాభాతో విస్తరించి ఉంది.


సౌమ్యనాథాలయం

ఆర్‌బీకే	75
ఉద్యోగులు	74
వ్యయం	13.01 కోటి
రైతులు	25,710
అగ్రిటెస్టింగ్‌ల్యాబ్	రాజంపేట

అంగన్‌వాడీల వ్యవస్థ	
అంగన్‌వాడీలు	374
మినీ అంగన్‌వాడీలు	153
సిబ్బంది	747
పిల్లలు	15,493
సొంత భవనాలు	258
అద్దె భవనాలు	136


నాడు-నేడు	
మండలాలు	6
ప్రభుత్వపాఠశాలలు	425
విద్యార్థులు	27025
ఉపాధ్యాయులు	1351
ఆధునీకరణ భవనాలు	260
నిధుల వ్యయం	రూ.52,26,8000కోట్లు

మండలాలు	6
పురుషులు	115594
మహిళలు	121424
ఇతరులు	10
మొత్తం	237028


మాధవరం-1 సచివాలయం

సచివాలయాలు	74
సిబ్బంది	647
నిర్మాణవ్యయం	రూ.29 కోట్లు
వలంటీర్లు	1241

ప్రధాన అభ్యర్థులు..
వైఎస్సార్‌సీ అభ్యర్థిగా ఆకేపాటి అమరనాథరెడ్డి, టీడీపీ నుంచి సుగవాసి బాలసుబ్రమణ్యం తదితరులు పోటీలో ఉన్నారు.



పకడ్బందీగా నామినేషన్ల పరిశీలన


నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్‌ఓ

రాజంపేట : రాజంపేట అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం పకడ్బందీగా జరుపుతున్నామని రాజంపేట రిటర్నింగ్ అధికారి టి.మోహనరావు తెలిపారు. నామినేషన్ల స్క్రూటినీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. ఇందులో 14 మంది అభ్యర్థులు క్వాలిఫై పొందరన్నారు. 11 మంది డిస్‌క్వాలిఫై అయ్యారన్నారు.

క్వాలిఫై అయినా వారు వీరే..
ఆకేపాటి అమరనాథరెడ్డి(వైఎస్సార్‌సీపీ), కె.సుబ్బమ్మ(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), సుగవాసి బాలసుబ్రమణ్యం(టీడీపీ), బి.విశ్వనాథనాయక్ (సీపీఐ), డి.హరిప్రసాద్ (జై భారత్ నేషనల్ పార్టీ), డి.సురేంద్రారెడ్డి(జై భీంరావ్ భారత్ పార్టీ), వి.శంకరయ్య (జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ), సాల్మన్, కె.హరివెంకటరమణ, ఆర్.రాఘవేంద్రవర్మ, ఎస్.మహమ్మద్‌అలీ, పి.సుబ్బారెడ్డి, ఆర్.చిన్నపెంచలయ్య, జి.వెంకటసుబ్బారెడ్డిలు ఇండిపెండెంట్‌లుగా క్వాలిఫై అయ్యారు. కాగా 11 మంది డిస్ క్వాలిఫై అయినట్టు ఆర్‌ఓ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన

సిద్దవటం: మండలంలోని బంగారుపేట గ్రామ సమీపంలో వెలసిన గంగాభవాని అమ్మవారి 32వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం లక్ష కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించామని ఆలయ ఫ్యామిలీ ట్రస్టు అధ్యక్షుడు మాడా పెద్దసుబ్బరాయుడు, రామక్రిష్ణయ్యలు తెలిపారు. అంతకుముందు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపామన్నారు. సాయంత్రం జరిగిన లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలందరికి అమ్మవారి ప్రసాదాలు, మంగళప్రదమైన గాజులు, పసుపు, కుంకుమలు అందజేశామన్నారు. పూజా కార్యక్రమానికి వైఎస్‌ఆర్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి సతీమణి ఆకేపాటి అమరజ్యోతి హాజరయ్యారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కాయా కర్పూలను అందజేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

పెద్దిరెడ్డి కుటుంబం జోలికి వస్తే సహించేది లేదు


మాట్లాడుతున్న భరత్‌కుమార్‌రెడ్డి, నాయకులు

ఓబులవారిపల్లె : ప్రజాగళం యాత్రలో చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆ కుటుంబం జోలికి వస్తే సహించేది లేదని చిత్తూరు జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ టి.భరత్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మంగంపేటలోని ఆయన క్యాంపు ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎదుగుదలను జీర్ణించుకోలేక కూటమి పార్టీల నేతలు ఆయనను పాతి వేయండి అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం నీచ సంస్కృతి అని అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి గట్టిగా బుద్ధి చెప్పేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామన్నారు. ఎమ్మెల్యే కొరముట్లపై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని, ఆధారం ఉంటే ప్రజలకు చూపించాలన్నారు. మతిభ్రమించిన వారిలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. 2019 జనసేన రైల్వేకోడూరు అభ్యర్థి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాజకీయ విలువలేని వ్యక్తి పవన్ కల్యాణ్ అని విమర్శించారు. డబ్బులకు ఎమ్మెల్యే టికెట్‌లను అమ్ముకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వడ్డి అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాబు వ్యాఖ్యలు అర్థరహితం – వైఎస్సార్‌సీపీ నేత మలిశెట్టి
చిట్వేలి : ప్రజాగళం సభలో చంద్రబాబునాయుడు ఎంపీ మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని ఏపీ కనీస వేతన సవరణ చట్ట సలహాబోర్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ విమర్శించారు. శుక్రవారం చిట్వేలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కూటమిని చిత్తుగా ఓడించి వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఎంపీ, ఎమ్మెల్యేలు రూ.వేల కోట్లతో పనులు చేయించారన్నారు. అత్యంత సౌమ్యుడైన మిథున్ రెడ్డి ఎదుటి వ్యక్తులను ఎంతగానో గౌరవిస్తారన్నారు. అలాంటి వ్యక్తిపై చంద్రబాబు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. స్థాయి మరిచి విమర్శలు చేస్తున్న కూటమి పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి


రాజంపేటలో ప్రచారం చేస్తున్న దృశ్యం

నందలూరు (రాజంపేట) : జగనన్న మరలా ముఖ్యమంత్రి అయితేనే గల్ఫ్‌లోని ప్రవాసాంధ్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆడపూరులో కువైట్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అమరనాథరెడ్డిలకు మద్దతుగా ఎన్‌ఆర్‌ఐలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలియాస్, గోవిందు నాగరాజులు మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రానికి వివిధ దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చిన సుమారు 55 వేల ప్రవాసాంధ్రులను వారి ఇంటికి చేర్పించడంలో వైఎస్ జగన్ చేసిన కృషిని ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మర్రి కళ్యాణ్, విపి రామచంద్రారెడ్డి, షేక్ రహమతుల్లా, ప్రతినిధి నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, షరీఫ్, కంచర్ల నాగ సుబ్బారెడ్డి, సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, పోలి ప్రవీణ్ కుమార్ రెడ్డి, బయనబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

జగన్‌తోనే ముస్లింల అభ్యున్నతి
రాజంపేట టౌన్: జగన్ మళ్లీ సీఎం అయితేనే ముస్లింలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ముస్లింలు, ఎక్కువగా గల్ఫ్ దేశాలపై ఆధారపడి జీవిస్తున్నవారు ఒకటవ వార్డులో అధికంగా ఉన్నారు. ఆ వార్డు ఇన్‌ఛార్జ్ అబ్దుల్ మునాఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలియాస్ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వల్ల ముస్లింలకు, గల్ఫ్ దేశాల్లో ఉంటున్న వారికి చేస్తున్న మేలు గురించి వివరించారు. ప్రతి ముస్లిం ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా అమర్‌నాథరెడ్డిని, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయండి


మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న సాయికిశోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె : రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వి.సాయికిషోర్ రెడ్డి ప్రజలను కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం గద్దలరేవుపల్లె పంచాయతీలోని పాయాలవాండ్లపల్లె, దళితవాడ, గద్దలరేవుపల్లె, ఎస్టీ కాలనీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకొని నవరత్నాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌దే అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. బాబు, జగన్‌ల పాలనలను బేరీజు వేసుకొని సంక్షేమ అందించిన జగన్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అంతకుముందు చమర్తి గిరిజమ్మ, రెడ్డయ్య, సాయికిషోర్ రెడ్డి, నాయకులకు గ్రామస్తులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో హేమనవర్మ, ఎంపీపీ చీర్ల నాగమ్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, గౌరీ శంకర్ రాజు, బైనేని రెడ్డి కుమార్, ఎంపీటీసీ రమేష్ రాజు, మౌలానా, సుంకేసుల రఫీ, సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఎదుర్కొనే దమ్ము టీడీపీకి లేదు


ప్రచారంలో పాల్గొన్న ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, విప్ కొరముట్ల, నాయకులు

రైల్వేకోడూరు : వైఎస్సార్‌సీపీని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము టీడీపీకి లేకనే పొత్తులు పెట్టుకున్నారని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో వారు గంగమ్మ గుడివద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పైకి చెప్పేవన్నీ ప్రగల్భాలేనని, లోపల మాత్రం ఆయన అంత పిరికివాడు మరొకడు ఉండడని తెలియజేశారు. కిరణ్ కుమార్‌రెడ్డి పార్టీలు మారి చివరకు బీజేపీలో చేరి రాజంపేట ఎంపీ టికెట్ తెచ్చుకున్నాడన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కౌంటర్ పెట్టి కమీషన్‌లు దండుకున్న వ్యక్తికి ఎవరూ ఓటు వేయరన్నారు. తన ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసం చివరకు రాష్ట్రాన్ని కూడా విడగొట్టిన వ్యక్తిని ప్రజలు ఆదరించరన్నారు. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ పేదల పక్షమేనన్నారు. రాజంపేట ఎంపీగా తనను, రైల్వేకోడూరు శాసనసభ్యునిగా కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించి తిరిగి మరలా జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కొల్లం గంగిరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఉప సర్పంచ్ శివసాయి, సుధాకర్‌రాజు, సీడీ.నాగేంద్ర, కొరెడ్డి సిద్దయ్య, సీహెచ్ రమేష్, జెడ్పీటీసీ రత్నమ్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్, గునిశెట్టి రమేష్, రౌఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాల తెలిసినవాడు సీఎం జగన్


కొండూరు అజయ్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూరు విజయ్‌రెడ్డిలకు గ్రామాలలో అపూర్వ స్వాగతం పలికారు. శుక్రవారం అనంతంపల్లి, పేరంవారిపల్లి, వెంకటనారాయణ పల్లి, వేపాటివారిపల్లె, సింగనమల పంచాయతీలోని సింగనమల, కొత్త సింగనమల గ్రామాలలో సాయంత్రం వరకు ప్రచారం నిర్వహించారు. జగన్ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని ఆయా కుటుంబాలకు వివరించారు. ప్రజల కష్టసుఖాలను తెలిసినవాడు వైఎస్ జగన్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. లబ్ధి జరిగి ఉంటేనే ఓటు వేయండి అని ఓటు అడిగిన దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని ప్రజలు తెలియజేశారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్లకు, మరొకటి ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిలకు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో జెడ్పీటీసీ సుబ్బరాయుడు, సీనియర్ నాయకుడు బీఎల్ నరసింహారెడ్డి, పేరం కృష్ణయ్యనాయుడు, పేరం రెడ్డయ్య నాయుడు, కె.హరిప్రసాద్ నాయుడు, వేపాటి రమేష్ నాయుడు, హరీష్ నాయుడు, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, శంరయ్య, వెంకటేష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఈశ్వరయ్య, యానాది నాయుడు, ఓబుల్ రెడ్డి, కన్నారెడ్డి, శ్రీపతి రెడ్డి, శివయ్య నాయుడు, లాడెన్‌లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ స్వార్థ రాజకీయాలకు బలిజలు బలి

- బాబుకు బలిజలను కుదవపెడుతున్నాడు
- మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి


మీడియాతో మాట్లాడుతున్న మర్రి రవి

రాజంపేట : బలిజలు పవన్ కల్యాణ్‌కు పేటెంట్ హక్కు కాదని ఇది గుర్తుపెట్టుకోవాలని రాజంపేట మున్సిపల్ వైస్‌చైర్మన్, నియోజకవర్గ కాపునేత మర్రి రవి ధ్వజమెత్తారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబుకు బలిజలను అమ్మేందుకు యత్నిస్తున్నారన్నారు. తమ స్వార్థ రాజకీయాలకు బలిజలను బలిచేసి చలికాచుకునే మనస్థత్వం పవన్‌ది అన్నారు. దత్తపుత్రుడు రాజకీయాలకు బలిజలు దూరంగా ఉండాలని సూచించారు. సభలో ఊగిపోతే, చిందులు తొక్కితే భయపడేవారు ఇక్కడలేరన్నారు. ఎన్నికలప్పుడే చంద్రబాబు, పవన్‌లకు బలిజలు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కాపులకు పెద్దపీట వేశారన్నది ప్రతి ఒక్క బలిజ సోదరుడికి తెలుసునన్నారు. బలిజల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాజంపేటపై ఎటువంటి అవగాహన లేకుండా పవన్ ప్రసంగం సాగిందన్నారు. రాజకీయాల్లో రాణించడమంటే సినిమాలో నటించడం కాదని, పవన్ మాటలను చూసి జనం నవ్వుకుంటున్నారని తెలియజేశారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించే స్థాయి పవన్‌కు లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో రాజంపేట పట్టణ కాపునేత నాయని గిరి, ప్రసాద్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

నేడు దళవాయిపల్లెలో ప్రచారం
పుల్లంపేట : నేడు శనివారం మండల పరిధిలోని దళవాయిపల్లె గ్రామంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ బాబుల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీనివాసులు హాజరవుతారని, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే, ఎంపీల పర్యటన
ఓబులవారిపల్లె : మండలంలో నేడు శనివారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పర్యటించనున్నట్లు శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వి.సాయికిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మవరం, గోవిందంపల్లి, బోటిమీదపల్లె, యల్లాయపల్లె, చిన్నంపల్లి సచివాలయాల పరిధిలో ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొంటారన్నారు.

ఉపాధ్యాయునికి డాక్టరేట్
ఓబులవారిపల్లె : తల్లెంవారిపల్లె జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుడు మూల ప్రసాద్‌రెడ్డికి ఎస్వీయూ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం షాహిదుల్లా ఉపాధ్యాయుడిని అభినందించారు. ఏ వ్యాల్యుయేషన్ ఆఫ్ కోమా రిమ్ ఆఫ్ ఇన్ వైట్ అండ్ ఇన్ పిలికో అప్రోచ్ ఆన్ ఏపీ నెప్పి అనే అంశంపై ఎస్వీయూ రిటైర్డ్ ప్రిన్సిపాల్ జంతు శాస్త్ర ప్రొఫెసర్ కె.ఎల్లమ్మ పర్యవేక్షణలో పరిశోధనా పత్రం సమర్పించినందుకు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఎస్వీయూ అధికారి డి.రమణ నాయక్ తెలిపారు.



పీలేరులో వంద పడకల ఆస్పత్రి

పీలేరులో.. అభివృద్ధి జోరు

నియోజకవర్గ ముఖచిత్రం - పీలేరు

- రూ. వందల కోట్లతో సంక్షేమ పథకాల అమలు
- జెట్ స్పీడ్‌తో పీలేరు అభివృద్ధి
- రూ. 2400 కోట్లతో పీలేరు మీదుగా నాలుగులేన్ల రహదారి
- రూ. 120 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు
- రూ. 40 కోట్లతో ప్రభుత్వాసుపత్రుల స్థాయిపెంపు
- జగనన్న పాలనలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు

పీలేరు : గతంలో ఎన్నడూ లేని విధంగా పీలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తోంది. పీలేరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి జరిగిన అభివృద్ధి అంతంతే. అయితే 2019లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం.. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో నియోజకవర్గం రూపురేఖలు మారిపోయాయి. దీనికితోడు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిల ప్రత్యేక చొరవతో అభివృద్ధి పరుగులు పెట్టింది. వివిధ పథకాలకు వందల కోట్ల రూపాయలు కేటాయించారు. దీంతో జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పనులు జరిగాయి. గత నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పీలేరు నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తోంది.

నియోజకవర్గంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు..

పథకం	లబ్ధిదారుల సంఖ్య	చెల్లించినమొత్తం (రూ.కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	48,080	300,63,34,950
వైఎస్సార్ చేయూత	18,541	82,47,46,250
వైఎస్సార్ ఆసరా	42,296	149,89,75,386
రైతు భరోసా	43,136	187,09,90,181
వైఎస్సార్ సున్నావడ్డీ	42,987	17,48,04,961
వైఎస్సార్ కాపునేస్తం	1,433	4,99,29,632
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	3,891	10,23,29,632
వైఎస్సార్ బీమా	536	8,49,04,131
వైఎస్సార్ వాహనమిత్ర	2,087	4,44,51,943
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	22,814	68,23,33,664
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	249	1,25,43,850
వైఎస్సార్ కల్యాణమస్తు	124	94,45,000
వైఎస్సార్ సంపూర్ణపోషణ	2,110	3,30,17,090
అమ్మ ఒడి	25,329	37,99,35,000
విద్యాదీవెన	15,963	42,24,77,419
వసతిదీవెన	8,079	10,14,85,116
జగనన్న చేదోడు	2,441	3,49,40,169
జగనన్న గోరుముద్ద	4,098	3,60,11,945
క్రాప్ ఇన్సూరెన్స్	1,990	1,14,49,194
ఇన్‌పుట్ సబ్సిడీ	3,548	2,01,06,415

నూతనంగా మంజూరైన భవనాలు..

భవనం	సంఖ్య	పూర్తయినవి	నిధులు
గ్రామ సచివాలయాలు	80	55	రూ.32 కోట్లు
రైతు భరోసా కేంద్రాలు	70	46	రూ.9.66 కోట్లు
వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు	56	35	రూ.12.20 కోట్లు





నియోజకవర్గంలో మొత్తం పాఠశాలలు	411
నాడు-నేడుతో ఆధునికీకరించిన పాఠశాలలు	244
నాడు-నేడు పాఠశాలలకు చేసిన ఖర్చు రూ.కోట్లలో	56.67


తరిగొండలోని లక్ష్మీనరసింహస్వామి గుడి

మరిన్ని అభివృద్ధి పనులు

- రూ. 2400 కోట్లతో పీలేరు మీదుగా మదనపల్లె - తిరుపతి నాలుగులేన్ల జాతీయ రహదారి.
- పీలేరు పట్టణంలో రూ. 120 కోట్లతో రెండు ఆర్‌ఓబీల నిర్మాణం.
- రూ. 40 కోట్లతో పీలేరు ఆస్పత్రి 50 నుంచి వంద పడకలకు పెంపు, కలికిరి, వాల్మీకిపురం ప్రభుత్వాస్పత్రులు 30 నుంచి 50 పడకలకు స్థాయికి పెంపు.
- రూ. 6.36 కోట్లతో నిర్మాణం పూర్తయిన మురుగునీటి కాలువ పనులు : 238
- నియోజకవర్గంలో పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో మంజూరు చేసిన పట్టాలు: 12000
- పీలేరులో మంచినీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్లు: 40
- పీలేరులో రూ.30 లక్షలతో పార్కు ఏర్పాటు
- రూ. 10 లక్షలతో కొత్తపల్లె చెరువు అభివృద్ధి, లైటింగ్, బోటింగ్ ఏర్పాటు
- రూ. 30 లక్షలతో హిందువులకు, ముస్లింలకు, ఆర్యవైశ్యులకు, క్రైస్తవులకు వేర్వేరుగా స్మశానవాటికలు ఏర్పాటు.

రానున్న ఎన్నికల్లో ప్రధాన పోటీ..

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (చింతల రామచంద్రారెడ్డి), టీడీపీ (నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి) మధ్య ప్రధాన పోటీ ఉంటుంది.
- పీలేరు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తనయుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి బలమైన వర్గం ఉంది.

నియోజకవర్గంలో ప్రత్యేకతలు..




- నియోజకవర్గంలోని గుర్రంకొండ మండలంలో గుర్రంకొండ కోట, చెర్లోపల్లె రెడ్డెమ్మ కొండ ఆలయం, తరిగొండలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, వాల్మీకిపురం పట్టణంలో శ్రీ పట్టాభి రామాలయం, పీలేరు మండలం తలపుల పంచాయతీలో మద్దుండాల మల్లేశ్వరస్వామి ఆలయం ప్రసిద్ధి చెందినవి.
- పీలేరులోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ, పీజీ విద్య. ఎంజేఆర్ కళాశాలలో పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్య. కేవీపల్లె మండలంలోని గ్యారంపల్లె ఏపీ బాలుర గురుకుల పాఠశాల, గురుకుల కళాశాల. నియోజకవర్గ వ్యాప్తంగా 8 సంక్షేమ గురుకుల పాఠశాలలు ఉన్నాయి.
- కేవీపల్లె మండలంలో మూడు మండలాలకు తాగునీరు అందించే ఝరికోన ప్రాజెక్టు ఉంది.

పీలేరు నియోజకవర్గ రాజకీయ సమాచారం..

పీలేరు నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. నాటి నుంచి నేటి వరకు ఇక్కడి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన వారి వివరాలిలా ఉన్నాయి.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజారిటీ
1952	పి. తిమ్మారెడ్డి	కేఎల్‌పీ	ఎన్. భాస్కర్‌రెడ్డి	కాంగ్రెస్	
1955	ఎన్.వి. నాయుడు	కేఎల్‌పీ	సీవీ రెడ్డి	సీపీఐ	9 వేలు
1962	సి.కె. నారాయణరెడ్డి	సీపీఐ	ఎస్. బేగ్	కాంగ్రెస్	6,912
1967	జి.వి. చంద్రశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్	వి. రఘునాథరెడ్డి	ఇండిపెండెంట్	7,881
1972	ఎం. సైపుల్లాబేగ్	కాంగ్రెస్	జి.వి. చంద్రశేఖర్‌రెడ్డి	ఇండిపెండెంట్	21 వేలు
1978	ఎం. సైపుల్లాబేగ్	కాంగ్రెస్	పి. రామచంద్రారెడ్డి	జనతా	-
1983	చల్లా ప్రభాకర్‌రెడ్డి	టీడీపీ	ఎం.ఎస్. బేగ్	కాంగ్రెస్	25,635
1985	చల్లా ప్రభాకర్‌రెడ్డి	టీడీపీ	సి.పి.ఆర్. రెడ్డి	కాంగ్రెస్	4,249
1989	పి. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్	చల్లా ప్రభాకర్‌రెడ్డి	టీడీపీ	24,632
1994	జి.వి. శ్రీనాథరెడ్డి	టీడీపీ	పి. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్	9,655
1999	పి. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్	జి.వి. శ్రీనాథరెడ్డి	టీడీపీ	25 వేలు
2004	పి. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్	జి.వి. శ్రీనాథరెడ్డి	టీడీపీ	21,588
2009	ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి	కాంగ్రెస్	ఎస్. ఇంతియాజ్	టీడీపీ	9,132
2014	చింతల రామచంద్రారెడ్డి	వైఎస్సార్‌సీపీ	ఎన్. కిషోర్‌కుమార్‌రెడ్డి	జేఎస్‌పీ	16,500
2019	చింతల రామచంద్రారెడ్డి	వైఎస్సార్‌సీపీ	ఎన్.కిషోర్‌కుమార్‌రెడ్డి	టీడీపీ	7834



నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య

మొత్తం ఓటర్లు 2,34,238



పురుషులు 1,14,768 | మహిళలు 1,19,448 | ఇతరులు 34



సాగునీటి సౌకర్యం

చెరువులు	1001
వ్యవసాయ బోర్లు	8110
చేతిబోర్లు	1900
స్కీంబోర్లు	1500

1,53,330 హెక్టార్లు నియోజకవర్గ భౌగోళిక విస్తీర్ణం

29,167 హెక్టార్లు అటవీ ప్రాంతం

ప్రధాన పంటలు : వరి, వేరుశనగ, రాగి, కందులు, చెరకు

ఉద్యాన పంటలు : టమాట, మామిడి, కొబ్బరి, మిరప, బొప్పాయి.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి.. అభివృద్ధికి పట్టం కట్టండి


దేవపట్లలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

సంబేపల్లె : ఫ్యాను గుర్తుకు ఓటువేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిగారిపల్లె, దేవపట్ల, రెడ్డివారిపల్లె పంచాయతీలలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో లబ్ధిపొందారన్నారు. డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు మోసగించారన్నారు. అదే జగనన్న చెప్పిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాఫీ చేసి మాటమీద నిలబడ్డారన్నారు. అర్హత ఉంటే తమ ఇళ్లవద్దకే పథకాలను జగనన్న పంపించారన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మనం మళ్లీ సీఎంగా జగనన్నను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధనరెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీ, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉపేంద్రరెడ్డి, విశ్రాంత ఏఎస్పీ రజనీకాంత్‌రెడ్డి, నాయకులు మల్లికార్జునరెడ్డి, రమేష్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వి.వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ సరస్వతీ, మండల ఉపాధ్యక్షుడు రవీంద్రనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం


ఓట్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి శివలలిత

రాయచోటి అర్బన్ : వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సతీమణి శివలలిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డు కొత్తపేట, రామాపురంలలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జగనన్న సహకారంతో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాయచోటి అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. రాయచోటిలో జిల్లా కేంద్రం ఏర్పాటు, జిల్లా కార్యాలయాల ఏర్పాటు, ఆర్టీసీ బస్టాండు విస్తరణ, ఏరియా ఆసుపత్రికి నూతన భవనాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, పార్కునిర్మాణం, స్టేడియం నిర్మాణం తదితర అభివృద్ధిపనులే ఇందుకు నిదర్శనమన్నారు. రాయచోటి మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే వైఎస్‌ఆర్‌సీపీకి ఓట్లువేసి గెలిపించాలంటూ ఆమె ప్రజలను కోరారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, పార్టీనేతలు రవిరాజు, శంకర్‌రెడ్డి, బేపారి మహమ్మద్‌ఖాన్, కౌన్సిలర్లు నాగాంజలి, జానం రాధ, నేతలు పింఛా భాస్కర్, అంజనప్ప, గువ్వల బుజ్జిబాబు, జానం రవీంద్ర యాదవ్, ఫయాజ్ అహమ్మద్, రియాజ్ అహమ్మద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం


ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, సుదీప్‌కుమార్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు సుదీప్ కుమార్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలోని వైఎస్సార్ కాలనీ, నలందనగర్, జీఎంఆర్ కాలనీ, పూసల కాలనీ, మిస్సా చర్చి, కోర్టు ఏరియా, గాండ్లపల్లె, రవీంద్రనగర్, దండెవాండ్లపల్లెల్లో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ చెంద్రాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డిలతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పోల్‌రెడ్డి సుబ్బారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్‌లు యర్రంరెడ్డి, సిద్దక రామచంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ యువజన నాయకులు సమరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, జగన్ మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, గంగమ్మ ఆలయ చైర్మన్ రెడ్డయ్య, మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, రాజబాబు, వైఎస్సార్ సీపీ యువజన నాయకులు అంబాబత్తిన రమేష్, మాజీ సర్పంచ్ సుబ్బరామరాజు, దుర్గయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే నాయిబ్రాహ్మణుల అభివృద్ధి


ఎమ్మెల్యే చింతలకు మద్దతు తెలుపుతున్న నాయిబ్రాహ్మణ నాయకులు

వాల్మీకిపురం : నాయిబ్రాహ్మణుల అభివృద్ధి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని టీటీడీ బోర్డు మెంబరు, ఏపీ నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధవటం యానాదయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుడికి పెట్టుబడి సాయం కింద పది వేలు, ప్రతి షాప్‌కి 150 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, దేవాదాయశాఖ గుర్తింపులో ఉన్న ప్రతి దేవాలయాల్లో నాయిబ్రాహ్మణుడికి పాలకమండలి సభ్యుడిగా అవకాశం, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు, తదితర సంక్షేమ పథకాలు అమలు చేసి గుర్తింపునిచ్చాయన్నారు.

మరింత అభివృద్ధికి జగనన్నను ఆశీర్వదించండి


ప్రచారం నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి.శ్రీనాథరెడ్డి

పీలేరు : మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకాంక్షిస్తూ మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం వారు పట్టణంలోని కడప రోడ్డు, రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో ప్రచారం నిర్వహించారు. మీ కుటుంబానికి ఆర్థికంగా లబ్ధి పొంది ఉంటేనే ఓట్లు వేయాలని సూచించారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, రెడ్డిబాషా, కృష్ణారెడ్డి, చక్రధర్, లక్ష్మిరెడ్డి, రఘు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌సీపీ విజయాన్ని ఆపలేరు



ప్లకార్డ్సను ప్రదర్శిస్తున్న కోనసీమ వైసీపీ నాయకులు

రాయచోటి : రాష్ట్రంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని కోనసీమ జిల్లా అమలాపురం నాయకుడు శెట్టిబత్తుల రాజబాబు అన్నారు. కోనసీమ జిల్లా అమలాపురంకు చెందిన వైసీపీ నాయకులతో కలిసి శుక్రవారం వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని రాయచోటి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంకు చెందిన వైసీపీ నాయకులు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో ప్రచారం చేస్తున్నామన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల అభ్యర్తులను గెలిపించాలని కోరుతున్నామన్నారు. రాయచోటిలో స్థానిక మునిసిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లు, ఇతర స్థానిక నాయకులతో కలిసి హలో ఏపీ- వన్స్ మోర్ వైసీపీ అనే నినాదాలతో ప్లకార్డ్స్ ప్రదర్శించి సంక్షేమ రాజ్యం స్థాపనకు మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తనతో పాటు అమలాపురం నుంచి వచ్చిన పలువురు నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధికి ఓటు వేద్దాం


ప్రచారం నిర్వహిస్తున్న చింతల సాయికృష్ణారెడ్డి

వాల్మీకిపురం : నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని చింతల సాయికృష్ణారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని జర్రావారిపల్లిలో ఇంటింటి వెళ్లి కరపత్రాలను పంచిపెట్టారు. ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలను అభర్థించారు. కార్యక్రమంలో నాయకులు నీళ్లభాస్కర్, నరసింహులు, మునిభాస్కర్, రాయుడు, ఆనంద, విశ్వనాథ్, చలపతి, గురుమూర్తి, చంద్ర, రాజబాబు, రెడ్డిరాజ, రెడ్డి ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో సమావేశం

సంబేపల్లె : వేదపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డిలు శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమష్టిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని వారు సూచించారు.

పూర్తి నివేదిక అందించాలి

కలకడ : మండలంలోని కలకడ, ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ పరిధిలోని లెప్రసి, టీబీ వ్యాధిగ్రస్తుల పూర్తి నివేదికలను అందించాలని జిల్లా అదనపు ఆరోగ్య శాఖ అధికారిణి పి.శైలజ తెలిపారు. శుక్రవారం ఎర్రకోటపల్లె పీహెచ్‌సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి మాట్లాడారు. బీసీజీ వ్యాక్సినేషన్ సీహెచ్‌ఓలు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు టీకాలను సకాలంలో వేయించాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఆరోగ్యవిస్తరణ అధికారి జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట దెబ్బతినకూడదు

రాయచోటి : ట్రాన్సుఫార్మర్ కాలిపోయి, విద్యుత్ లోఓల్టేజీ తదితర కారణంగా పంటలు ఎండిపోవడం ఇతర సమస్యలు తలెత్తడం వంటివి ఉండరాదని విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎస్.రమణ తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో ట్రాన్సుఫార్మర్లు మరమ్మతుల తయారీ కేంద్రాన్ని స్థానిక ఈఈ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. కాలిపోయిన ట్రాన్సుఫార్మర్ వచ్చిన వెంటనే ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వినియోగదారుడు 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేసిన 48 గంటలలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలలో 24 గంటలలో కాలిపోయిన ట్రాన్సుఫార్మర్లను మార్చాలని ఆదేశించారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

రాయచోటి అర్బన్ : జిల్లాలోని ప్రజలు వడదెబ్బ, వడగాలులకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండ తీవ్రతతో ఉష్ణోగ్రతలు పెరిగి మెదడుపై ప్రభావం చూపుతుందన్నారు. ఫలితంగా మెదడులోని ఉష్ణోగ్రతలను నియంత్రించే కేంద్రం దెబ్బతిని వడదెబ్బకు గురవడం జరుగుతుందన్నారు. దీనిని సన్‌స్ట్రోక్ అంటారన్నారు. వడదెబ్బ చాలా సందర్భాలలో ప్రాణాంతకమైందన్నారు. ఎండ తగిలేలా బయటతిరగడం ప్రమాదకరమన్నారు. ఎండ తగల కుండా టోపిలు, గొడుగులు, చలవ కళ్ళద్దాలు వాడటం చేయాలన్నారు. వృద్ధులు, పిల్లలు, బాలింతలు, గర్భిణులు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడేవారు వడదెబ్బ బారిన పడకుండా చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం పాకెట్ల దగ్గర ఉంచుకోవాలన్నారు. ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రేషన్ షాపులలో, పాఠశాలల్లో, పంచాయతీ కార్యదర్శులు, గ్రామరెవెన్యూ అధికారులు, బస్టాండులు, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచామన్నారు. సచివాలయం సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తి


స్క్రూటినీ ప్రక్రియలో ఆర్‌ఓ రంగస్వామి, రాజకీయ నాయకులు

రాయచోటి : రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని రాయచోటి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి రంగస్వామి తెలిపారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ 128-రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియలో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, ధృవీకరించబడిన ఎన్నికల ఏజెంట్, అధీకృత ప్రతినిధి, ప్రతిపాదకులు పాల్గొన్నారన్నారు. అయితే మొత్తం నామినేషన్ అభ్యర్థులు 24 కాగా అందులో 18 క్వాలీపై అయ్యాయని, ఆరు డిస్ క్వాలిపై కావడం జరిగిందన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం


వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్‌లో కాకతీయ విద్యాసంస్థల అధినేత డి.వి. రమణారెడ్డి కుమార్తె వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, యర్రమరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం


అశ్విని హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పీలేరు : స్థానిక డీలక్స్ రోడ్డులో శ్రమంత్‌కుమార్ రెడ్డి, అశ్విని ఏర్పాటు చేసిన అశ్విని హాస్పిటల్‌ను శుక్రవారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జి.వి. శ్రీనాథరెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, రాకేష్ రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్ది రెడ్డి, చైతన్యరెడ్డి, చక్రధర్, లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డివారిపల్లె మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తింపు

చిన్నమండెం : మండలంలోని రెడ్డివారిపల్లె పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తించినట్లు తహసీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆ పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదేశానుసారం మండల పరిధిలోని కేశాపురం, రెడ్డివారిపల్లె పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తించామన్నారు.

నిబంధనలు పాటించాలి

రాయచోటి టౌన్ : వేసవి సెలవు దినాలలో పాఠశాలలకు సెలవులు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా విద్యాశాకాధికారి శివప్రకాష్‌రెడ్డి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను ఈనెల 24వ తేదీ నుంచి ప్రకటించిందని అయితే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు పాటించడంలేదన్నారు.